





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 18 జూలై 2025


# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు

## ప్రజలకు చేరువ చేయడంలో నిబద్ధతతో పనిచేయాలి

### : జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి





*మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :* ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నిబద్ధతతో పనిచేయాలి.జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు.మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్,ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలిసి శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ముందుగా విద్యా వైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, సంక్షేమం, పరిశ్రమలు, వివిధ శాఖల ప్రగతి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు.మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో విద్యా, వైద్యంతో పాటు సంక్షేమం ప్రగతి పథంలో ముందుకు పోతున్నాయి అన్నారు, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మెదక్ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు సమిష్టి కృషి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- అందోల్ నియోజకవర్గంలో పంటలకు సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల.
- పుల్కల్ లోని కె జి బి వి , ప్రభుత్వ జూనియర్ కళాశాల ,మోడల్ స్కూల్ లను తనిఖీ చేసిన మంత్రి.



మిగతా 4లో

# వికలాంగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**వెంటనే పెన్షన్ 6000 రూపాయలకు పెంచాలి.**

**స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలి.**

**హామీలు అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వకు గుణపాఠం చెప్తాము.**

**కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య**




*సంగారెడ్డి మేజర్ న్యూస్...అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తుందని, పెన్షన్ పెంచకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ను ఒడిస్తామనిఎన్.పి.ఆర్.డి రాష్ట్ ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు. పెన్షన్ 6000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పరిపాలన అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ధర్నాను ఉద్దేశించి యం అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 2023 డిసెంబర్ నుండే 6000 పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు మాట తప్పినరాని అన్నారు. వికలాంగులకు ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం చెప్పుతామని అన్నారు.పెన్షన్ పెంపు కోసం 42 లక్షల మంది చేయూత లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కు చిత్తశుద్ధి లేదని అన్నారు.*

మిగతా 5లో

# కత్తితో వ్యక్తి పై దాడ

**- కత్తితో పొడిచి హత్యాప్రయత్నం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తాం. ఎస్ఐ**




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్.. మండలంలోని పిప్పడ్ పల్లి గ్రామంలోని ఘటన పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్ర పరిదిలో ఉన్న పిప్పడ్ పల్లి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల సమయంలో చికుర్తి లక్ష్మణ్(33) అనే యువకుడు కిరణ జనరల్ షాపు కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో అదే గ్రామానికి చెందిన దూదేకుల ఇస్మాయిల్ అనే వ్యక్తి చికూర్తి లక్ష్మణ్ ను అడ్డుకుని తన వద్ద ఉన్న మారనాయుధమైనటువంటి కత్తితో కడుపులో పొడిచి హత్యాప్రయత్నం చేయగా,తిరిగి మరో పోటు పొడిచేలోపు లక్ష్మణ్ తన ఎడమ చేతి అడ్డుపెట్టి అడ్డుకునే ప్రయత్నంలో ఎడమ చేతికి కూడా బలమైన గాయం కాగా ఘతకుడి దగ్గర నుంచి అరుపులతో పరుగులు పెట్టి తన గృహానికి వెళ్ళగా లక్ష్మణ్ భార్య చీకుర్తి మహేశ్వరి,కొడుకు మల్లికార్జున్ చూసి కడుపు ఎడమవైపు బలంగా గాయం అయిన చోట గట్టిగా రక్తం పోకుండా తవలుతో గట్టిగా చుట్టి అదే గ్రామానికి చెందిన మచ్చూరి అశోకు భార్య,మహేశ్వరి కొడుకు మల్లికార్జున్ ఫోన్ చేసి రమ్మనగా వెంటనే అక్కడికి కారును తీసుకుని లక్ష్మణ్ ను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకొని వెళుతున్న క్రమంలో మధ్యలో అంబులెన్స్ రాగా అంబులెన్స్ లోకి మార్చి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లండి అని చెప్పగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం కొరకు తీసుకెళ్లారు. ప్రస్తుతం లక్ష్మణ్ అనే వ్యక్తికి గురువారం ఉదయం వైద్యులు ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. లక్ష్మణ్ భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హనుమంతు ఎస్సై నారాయణ తెలిపారు.

# మెదక్ లో సినీ తారాల సందడి

**- చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన హీరోయిన్ వైష్ణవి చైతన్య - ఆకట్టుకున్న జబర్దస్త్ ఆర్టిస్టుల కొలహలం - పెద్ద ఎత్తున తరలివచ్చిన కొనుగోలు దారులు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ లో సీనితారలు సందడి చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ను బేబీ సినిమా ఫెమ్ వైష్ణవి చైతన్య, జబర్దస్త్ ఫెమ్ వర్ష తో పాటు పలువురు జబర్దస్త్ ఆర్టిస్టులు ప్రారంభించారు. ఈ సందర్బంగా హీరోయిన్ వెష్ణవి చైతన్య మాట్లాడుతూ చందన బ్రదర్స్ లో నాణ్యమైన, ఆకర్షనీయమైన బట్టలు సరసమైన ధరలకు అందుబాటులో కి తెచ్చిందన్నారు. మెదక్ లాంటి ప్రాంతంలో సిబిఎస్ షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.డిస్కౌంట్ లతో ఆషాడం సేల్స్ ను చందన బ్రదర్స్ అందిస్తుందన్నారు. ఈ సందర్బంగా హీరోయిన్ వైష్ణవి చైతన్య, జబర్దస్త్ ఫెమ్ వర్ష లు సెల్ఫీ లతో సందడి చేశారు.జబర్దస్త్ ఆర్టిస్టులు తమ కామెడీ లతో ప్రజలను, కొనుగోలు దారులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనం పల్లి హన్మంతరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస పథంలో పీఆర్టీయూ కొల్లాపూర్ నుండి సభ్యత్వ నమోదు శుభారంభం



సంగారెడ్డి మేజర్ న్యూ స్ : పీఆర్టీయూ టీఎస్ సంగారెడ్డి రూరల్ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జడ్పీ పి హెచ్ ఎస్ కొల్లాపూర్‌లో ఉత్సాహభరితంగా ప్రారంభించారు. సంఘబలాన్ని పెంపొందించే దిశగా, ఈ శుభారంభ కార్యక్రమం పీఆర్టీయూ ముఖ్య నాయకుల సమక్షంలో ప్రాభవవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఆకుల మానయ్య, ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు స్వర్ణలత, మండల అధ్యక్షుడు ఎస్. మోహన్, ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షుడు . నాగభూషణం హాజరయ్యారు.

రాష్ట్ర స్థాయి నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు %ా%. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ. మౌలానా, జిల్లా ఉపాధ్యక్షులు కే. పుణ్య, కే. నారాయణ పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఇంకా మండల ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శులు పి గోపాల్, కే. గోపాల్, కార్యకర్త సత్యనారాయణ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం పీఆర్టీయూ సంకల్పాన్ని బలపరిచే విధంగా, ఉద్యమ తాత్త్వికతకు నూతన ఉత్సాహాన్ని జతచేసింది.

# పేదవాడి కళ్లలో వెలుగులొచ్చిన రోజు

### - 10 ఏళ్ల తర్వాత రేషన్ కార్డులతో నూతన ఆశలు! - మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్




కొండాపూర్ మేజర్ న్యూస్ : పేద ప్రజల చిరకాల కల సాకారమవుతోంది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టిస్తూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు విస్తృత కార్యక్రమాన్ని ప్రారంభించింది. గత 10 సంవత్సరా లుగా నిరీక్షణలో ఉన్న వేలాది కుటుంబాలకు ఇది నిజమైన ఆర్థిక భరోసా. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదా స్ మాట్లాడుతూ, " పేదవాడికి మొదటి ప్రాధాన్యత ఇస్తు. రేషన్ కార్డుల పంపిణీతో ప్రారంభమైన మార్పు మరింత సంక్షేమ పథకాల రూపంలో కొనసాగుతుంది," అని పేర్కొన్నారు. ఈ రికార్డు స్థాయి నిర్ణయం నేపథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు."పేదల పాలన - ప్రజల ప్రాధాన్యం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ, తమ పాలనలో ప్రతి పేద కుటుంబం వెలుగులు చూడాలనే సంకల్పంతో పనిచేస్తుందని ప్రభుదాస్ తెలిపారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ మెథడ్ న్యూస్ : ఈరోజు గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ ప్రెసిడెంట్ పెనుకుల తిరుపతి అమ్మ పెనుకుల చంద్రమ్మ ఈరోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మృతురాలు చంద్రమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది..వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ amc డైరెక్టర్ బొల్లారం ఎల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్ గ్రామ మాజీ నాచారం టెంపుల్ డైరెక్టర్ బీమాప్ప , నాయకులు బాలరాజు గౌడ్, బాచిన మురళి ,దశరథ , బాబు గౌడ్ , జూపల్లి నర్సింలు, ఎల్లం



,అనిల్ ,తలారి సత్తయ్య రాజశేఖర్ తదితరులు ఉన్నారు..

# సాగు నీళ్ల సర్వే కోసం కోటి 8 లక్షల50వెయ్యిల నిధులు మంజూరు

### - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు



రేగోడు మేజర్ న్యూస్:సాగు నీళ్ల సర్వే కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ:1 కోటి 8 లక్షల50వెయ్యిల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్ లు పార్టీ శ్రేణులతో కలిసి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలోతెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందోల్, రేగోడు, వట్పల్లి ,అల్లాదుర్గం, టేక్మాల్ మండలలకు సాగునీళ్లు అందించడానికి పెద్ద రెడ్డి పేట నుండి ఐదు మండలాలు కలుపుతూ రేగోడు వరకు పైప్ లైనింగ్, కాల్వల తవ్వకాలు నిర్మాణం కోసం సర్వే చేయడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ సర్వే పనులు పూర్తయిన తర్వాత పనుల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి ఐదు మండలాలకు 40వెయ్యిల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు మండల ప్రజల తరపున రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, నాయకులు కుమ్మరి నారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా, ఫాజిల్, పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు, మాజీ ఎంపిటిసి నర్సింలు,చిద్రే కృష్ణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, బిషప్,మోఖిమ్, రాములు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆషాఢమాసం ప్రత్యేక పూజలు





మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మహంకాళి ఆలయంలో స్థానిక రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించిన ఆషాఢ మాసం ప్రత్యేక పూజలకు మహిళలు మంగళ హారతులతో భారీగా తరలివచ్చారు.వైదిక నిర్వాహకులు రాజపున్నయ్య శర్మ, చంద్ర శేఖర్ శర్మ,రమేష్ శర్మ లు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు తోట అంజిరెడ్డి మాట్లాడుతూ పాడి పంటలతో అందరూ సుభిక్షంగా ఉండాలనీ ఆకాంక్షిస్తూ ప్రతి ఏటా ఆషాఢ మాసంలో సామూహిక పూజలు జరుపుతున్నట్లు చెప్పారు.అమ్మ వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు తోట వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, సత్తు రాజిరెడ్డి,తోట దుర్గా రెడ్డి, తోకల నగేష్ రెడ్డి, కొమ్మెర,భగవంత రెడ్డి, వల్లకొండ సంజీవరెడ్డి,సత్తు మహిపాల్ రెడ్డి,లింగాల అంజిరెడ్డి , నందాల వెంకట్ రెడ్డి తో పాటు సంఘ సభ్యులు సత్తు బాల్ రెడ్డి,సత్తు, రాజిరెడ్డి,లింగాల సదానందరెడ్డి,తోకల కమలాకర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చురాజ్ పల్లిలో రైతుల రుణమాఫీ జాబితా విడుదల

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిదిలోని



బచ్చురాజపల్లి గ్రామంలో రైతుల రుణమాఫీ జాబితా విడుదల చేయడం జరిగింది. గ్రామంలో 293 రైతులకు గాను 2,35,21,910 రుణమాఫీ జరిగినట్లు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమ్య తెలిపారు.రుణమాఫీ అయిన రైతుల జాబితా ఫ్లెక్సీలతో గ్రామపంచాయతీ వద్ద అతికించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వినోద్ నాయక్,గ్రామఅధ్యక్షులు స్వామి,లింగం,ఆంజనేయులు, రామచంద్రం,ఉపేందర్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా చేయాలి :: బీరకాయల తిరుపతి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,



మేజర్ న్యూస్, నంగునూరు: ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయుని నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ పాఠశాలల్లోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదనపు ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో విద్యాశాఖ అధికారులు గోప్యతను పాటిండం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధ్యాయులను కేవలం బోధనా పరమైన అంశాలకే పరిమితం చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇతరత్రా పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జాతీయ వాద భావ ప్రేరిత ఉపాధ్యాయ సంఘం అని తెలిపారు. జాతీయ వాద ఉపాధ్యాయులందరూ తపస్ లో చేరాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు చేయి చేయి కలిపి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే డీఎలు చెల్లించి పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కత్తుల రాంరెడ్డి, సిద్దిపేట డివిజన్ కార్యదర్శి అనుముల వీరేశం, తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సతీశ్, చంద్రకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి పోరాడుతుంది ఎమ్మార్పీఎస్

## - మంద కృష్ణ మాదిగ అంటేనే సామాజిక ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్

## - ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

సిద్ధిపేట:మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి పెంచిన పెన్షన్ అమలు చేసుడో లేక రాజీనామా చేసి ఇంటికి పోవుడో తేల్చుకోవాల్సిన అవసరం ఉందని తీవ్ర స్వరంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.దివ్యాంగుల,వృద్ధుల,వితంతువుల వివిధ రకాల ఆసరా పెన్షన్ దారుల సమస్యల హక్కుల పోరాటం దిశగా ఆగస్టు 13న హైదరాబాదులోని ఎల్ బి స్టేడియంలో జరగబోయే దివ్యాంగుల మహా గర్జన బహిరంగ సభకు సన్నాహక సభ బుధవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక మెట్రో గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు అటు ఎంఆర్పిఎస్ వర్గీకరణ అంశంతో పాటు సామాజిక పోరాటంలో భాగంగా తాను చేసిన పోరాటాల గురించి వాటి ఫలితాల గురించి వివరించారు.ముందుగా ప్రతి పేద ప్రజలకు 10 లక్షల విలువ కలిగిన ఆరోగ్యశ్రీ కార్డు వచ్చిందంటే అది ఎమ్మార్పీఎస్ పోరాటం వల్లే సాధ్యమైందని తెలిపారు.గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను కాపడడానికి చేసిన పోరాటంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ కార్డు వచ్చిందని దాని ద్వారా ప్రతి పేదవాడు కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు.వృద్ధాప్య,వితంతు పెన్షన్ల పెంపుదలకు ఎమ్మార్పీఎస్ కారణమని చివరికి రేషన్ షాపుల్లో ఇచ్చే బియ్యం కోటా పెరుగుదలకు ఎమ్మార్పీఎస్ పోరాటమే కారణమని తెలిపారు.అందుకే దివ్యాంగులకు ఆరు వేల రూపాయల పెన్షన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకునే విధంగా అధికార పార్టీని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.గతంలో కానీ ప్రస్తుతం కానీ అధికారంలో ఉన్న పార్టీ నాయకులు గాని ప్రతిపక్షంలో ఉన్న నాయకులు కాని పేదవారి పక్షాన నిలిచి మాట్లాడిన సందర్భాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇస్తానన్న పెన్షన్ ఆరు వేల రూపాయలు అమలు చేయకపోవడం వల్ల ఈ 18 నెలల కాలంలో ఇప్పటివరకు పెన్షన్ దారులు దాదాపు 20వేల కోట్ల రూపాయలు నష్టపోయారని ఆ 20 వేల కోట్ల రూపాయలు భూమి ఉన్న వారికి రైతు భరోసా పేరు మీద ఇచ్చారని అసలు ఏమీ ఆధారం లేని పేదవాడికి మాత్రం ఇవ్వడానికి మనసు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం



చేశారు.ఆర్థికంగా వెనుకబడిన పేదవారిపట్ల బడుగు బలహీన వర్గాల పట్ల నిలిచి కొట్లాడడానికి ఎమ్మార్పీఎస్ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని అందులో భాగంగానే ఈ ఆగస్టు 13న హైదరాబాదులో భారీ ఎత్తున కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు, దివ్యాంగులు,గీత, చేనేత పెన్షన్ దారులు ప్రతి ఒక్కరూ తమకు తాముగా ఆ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసి తమకు రావాల్సిన హక్కులు సాధించుకోవడానికి తన వెంట రావాలని తాను ఒక్కడినే ఏది సాధించలేదని ఇప్పటివరకు అమలైన ఎన్నో సంక్షేమ పథకాల్లో తాను నిలబడితే తన వెనుక అందరూ కదిలోచ్చి అండగా నిలిచారని తద్వారా ఆయా సంక్షేమ పథకాలు అమలయ్యాయని ఇప్పుడు కూడా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఇస్తామన్న పెన్షన్ అమలయ్యే విధంగా జరగాలంటే తాను చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎవరికి వారుగా వాహనాలు ఏర్పాటు చేసుకొని ఆగస్టు 13న బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ సన్నాక సభలో పాల్గొని సంఘీభావం తెలిపారు సిద్దిపేట బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు,మాజీ ఏఎంసి చైర్మన్ పాల సాయిరాం. సిద్దిపేట జిల్లా ఎమ్ ఆర్ పి ఎస్ ఇన్చార్జి మందకుమార్ మాదిగ,కో ఇన్చార్జి మల్లిగారి యాదగిరి,వి హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్,ఎమ్ ఆర్ పి ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్క పల్లి రాజు మాదిగ,ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షులు పెరిక పర్శరాములు మాదిగ,టి జి డి జేఏసీ మహిళా నాయకురాలు సరిత,విహెచ్ పి ఎస్ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రామాయంపేట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఆకర్షితులై మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావుల ఆధ్వర్యంలో జడ్ చెరువు తాండ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ తోపాటు సుమారు 200 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు టీపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిజాంపేట మండల కేంద్రం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సుమారు వెయ్యి మందికి పైగాబయలుదేరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, తాజా మాజీ సర్పంచ్ అధ్యక్షులు అమరసేనారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులుపంజాబ్ మహేందర్,నసీరుద్దీన్,జిట్టి మారుతి, మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు కొమ్మటబాబు,వై వెంకటేశం,మధుసూదన్ రెడ్డి,నాగరాజు,రవి నాయక్, బన్నీ,శ్రీశైలం,అబ్బ రెడ్డి,బాలయ్య, స్వామి గౌడ్ బొమ్మెనశ్రీనివాస్, సామలమహేష్,రాజేందర్ గౌడ్, గుమ్మల అజయ్,శ్రీనివాస్,రంగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

## : జిల్లా గృహ నిర్మాణ శాఖ పి.డి. దామోదర్ రెడ్డి

దుబ్బాక మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను



అనుసరించి వేగంగా ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలికలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించి పుర కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో 346 ఇండ్లకు గాను 170 ఇండ్ల నిర్మాణాలను దుబ్బాక మండలంలో 396 ఇండ్లకు గాను 275 మంది ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని తెలిపారు. ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేస్తే దశల వారీగా ప్రభుత్వం బిల్లులను త్వరగా చెల్లిస్తుందన్నారు.ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక అవసరం ఉన్నవారు తహసిల్దార్ ద్వారా టోకెన్లను తీసుకొని ఇసుకను తెచ్చుకోవచ్చున్నారు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులు తక్షణమే ఇంటి నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పురపాలిక కమిషనర్ రమేష్ కుమార్ గృహ నిర్మాణ శాఖ ఏఈ జాహ్నవి పుర మేనేజర్ శ్రీనివాస్ ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రామచంద్రపురంలోనీ శ్రీ గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రతిభావంతుల విద్యార్థులకు నగదు బహుమతులు, నోట్ పుస్తకాల పంపిణీ

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం లోని శ్రీ గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ మరియు క్లాస్మేట్ క్లబ్ సంయుక్తంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు మరియు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన సభ మాజీ ప్రోటెం చైర్మన్, భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ వి. భూపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి , క్లాస్మేట్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రకాష్ గారు హాజరయ్యారు.


భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ ద్వారా విభాగాల వారీగా ప్రథమ, ద్వితీయ, స్థానాలను పొందిన విద్యార్థులకు వరుసగా ₹3,000, ₹2,000 నగదు స్టేట్ ర్యాంక్ సాధించిన ఇద్దరికి ₹5,000 మరియు 80% పై సాధించిన సుమారు 50మందికి 1000 రూపాయల నగదు అందించడమేగాక, ప్రతి విద్యార్థికి నోట్ పుస్తకాలు కూడా అందజేశారు. . అదేవిధంగా క్లాస్మేట్ క్లబ్ సహకారంతో 16 మంది విద్యార్థులకు ₹1,116 చొప్పున బహుమతులు .

**ఈ సందర్భంగా శ్రీ వి. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ:** "విద్యాదానం అన్నింటిలో గొప్పది. పేదవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు సహాయపడటం మా లక్ష్యం. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించండి. తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటాం" అని పేర్కొన్నారు.





ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ కుమార్ గౌడ్, క్లబ్ సభ్యులు ప్రకాష్,శ్రీధర్,జగన్నాథ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పాటి సత్యనారాయణ, గౌస్, నర్సింగ్ రావు,అప్పా రావు,గౌస్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో వారు సమాజానికి దోహదపడే స్థాయికి ఎదగాలని వారు పేర్కొన్నారు.

# పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

## : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని మల్లయిపల్లి ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొక్కలు నాటిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సేవను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ కోసం ప్రత్యేక అంబులెన్స్ సేవను గురువారం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే సమాజం యొక్క దీర్ఘకాల డిమాండ్‌కు ప్రతిస్పందనగా ఈ చొరవ చేపట్టారు. గతంలో సకాలంలో అంబులెన్స్ యాక్సెస్ లేకపోవడం వల్ల, కొంతమంది నివాసితులు వైద్య అత్యవసర పరిస్థితుల్లో విషాదకరంగా ప్రాణాలు కోల్పోయారు. ఈ కీలకమైన అవసరాన్ని గుర్తించి, తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ తెల్లాపూర్ ప్రాంతానికి ప్రత్యేక అంబులెన్స్‌ను అందించాలని ఎంపీని అభ్యర్థించింది. తెల్లాపూర్ కార్నివాల్ సందర్భంగా ఎంపీ ఈ అభ్యర్థనను దయతో అంగీకరించారు. జూలై చివరి నాటికి దానిని నెరవేర్చడానికి ఎంపీ కట్టుబడి ఉన్నారు. తన మాటకు కట్టుబడి, పూర్తిగా అమర్చబడిన అంబులెన్స్‌ను అందించడానికి వీలు కల్పించి ప్రారంభించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలు అంబులెన్స్ సేవలకు గాను సెల్ నెంబర్ 7386759108 కు కాల్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే సేవను పొందవచ్చు అన్నారు.

**నివాసితులతో సంభాషించిన ఎంపీ**

అనంతరం ఎంపీ రఘునందన్ రావు మున్సిపల్ కార్యాలయంలో నివాసితులతో సంభాషించారు. పౌర, మౌలిక సదుపాయాల సమస్యలపై చర్చించారు. జూలై 26 శనివారం సమగ్రమైన సమీక్షా సమావేశం నిర్వహించబడుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కీలకమైన సమస్యలను పరిష్కరించేలా చూసుకోవడానికి సంబంధిత జిల్లా అధికారులందరితో సమన్వయం చేసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. తెల్లాపూర్ సమాజ శ్రేయస్సు పట్ల ఎంపీ రఘునందన్ రావు ప్రతిస్పందన, అంకితభావానికి టెనా కృతజ్ఞతలు తెలిపింది.



ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రాంబాబు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, తెల్లాపూర్ పరిసరాల సంఘం అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ, డిప్యూటీ ఈఈ సత్యనారాయణ, ఏఈ సాయి మౌనిక, మేనేజర్ అఖిల్ కుమార్, మాజీ కౌన్సిలర్లు శంషాబాద్ రాజు, శ్రీశైలం యాదవ్, నాయకులు రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల మహా ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఇందిరా పార్క్ వద్ద బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల మహా ధర్నా కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్య, ఉద్యోగాలలో కూడా అదే మేరకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని ఆయన కోరారు.

ఈ మహా ధర్నాలో బిక్షపతి, మామిళ్ల రాజేందర్, పట్నం మాణిక్యం తదితర నేతలు పాల్గొన్నారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి వివిధ ప్రాంతాల నుంచి బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు విశేషంగా హాజరయ్యారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- అందోల్ నియోజకవర్గంలో పంటలకు సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల.
- పుల్కల్ లోని కె జి బి వి , ప్రభుత్వ జూనియర్ కళాశాల ,మోడల్ స్కూల్ లను తనిఖీ చేసిన మంత్రి.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.గురువారం సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ ,చౌటకూర్, ఆందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు కొరకు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు . సింగూరు నుండి ఆకట్టుకు నిరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**పుల్కల్ లోని విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి .**

మండల కేంద్రమైన పుల్కలోని ,కేజీబీవీపీ పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల నుండి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మర్చనున్నట్లు తెలిపారు. ఆయా విద్యాసంస్థలోని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టడంతో పాటు , సి ఎస్ ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కళాశాల ల్లో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డివో పండు ఈ ఈ ఇరిగేషన్ భీమ్,,





ఇరిగేషన్ డ్యామ్ డి ఈ నాగరాజు ,ఏ ఈ మహిపాల్ రెడ్డి , శకుంతల సంబంధిత అధికారులు , ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో న్యాయ అవగాహన సదస్సు





జహీరాబాద్ మేజర్ న్యూస్.....జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య జహీరాబాద్ నందు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు నందు న్యాయమూర్తి మాట్లాడుతూ ఫోక్సో చట్టం, గృహహింస చట్టం, వరకట్న చట్టం మరియు న్యాయ చట్టాల మీద ప్రత్యేక అవగాహన కల్పించారు, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితంగా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. బాధితులకు ఎటువంటి న్యాయ సహాయం కోరినచో వారికి ఉచితంగా సలహాలు పొందుటకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు సందర్శించి పరిష్కరించుకోగలరని అన్నారు. న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని బాధితులకు తెలియపరిచారు.ఈ న్యాయ అవగాహన సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , బి డబ్ల్యు ఓ లలిత కుమారి, సిడిపిఓ లు, అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలతో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి : పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్ - మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు.గురువారం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో ని రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ను, జ్వరం సర్వేను పరిశీలించి ,మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మునిపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు . ఈ సందర్భంగా మండలంలో భూభారతి ప్రోగ్రెస్ ,కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై మునిపల్లి తాసిల్దార్, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ .భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను





ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలలో మొక్కలు నాటారు. హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆశా జ్యోతి , సంబంధితశాఖల అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పల్లెకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్పం నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న రోడ్ నంబర్ 3,4 లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ను పరిష్కరించడానికి సుమారు 21.00 లక్షలతో జలమండలి విభాగ ద్వారా నిధులు మంజూరు చేసి ఈరోజు కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ .తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించి,మంగళహారతులతో పులవనలతో,చిత్రపటంతో ఘనస్వాగతం పలికి ప్రత్యేక హృదయపూర్వకంగా సత్కరించారు.వారితో జలమండలి మేనేజర్ లోకేష్,నాయక్,కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్,నరేంద్ర బాబు,ప్రభాకర్ రెడ్డి,రాములు,వెంకట్ రావు,ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్,వెంకట్ రావు,జిలానీ,రమేష్,ఉమా శంకర్,ప్రకాష్,శంకర్,అంజద్,రాజు,సత్యం,రమేష్,పెద్ద ఎత్తున మహిళామణులు,కాలనీ వాసులు తదితరులు.



# ఫాల్ ఆర్మీ పురుగు, కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

## : జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మొక్క జొన్న పంట లో ఫాల్ ఆర్మీ పురుగు కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొక్కజొన్న మోకాలు ఎత్తు దశలో ఉన్నాయి.ప్రస్తుత బెట్ట పరిస్థితిలో మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి అధికంగా గమనించడం జరుగుతుందన్నారు. ఈ పురుగు మొదటి దశ లార్వాలు పత్ర హరితాన్ని గోకి తినుట వలన ఆకులపై తెల్లటి పోరా ఏర్పడుతుందన్నారు..రెండు మరియు మూడవ దశ లార్వాలు ఆకుసుడిలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినటం వలన విచ్చుకున్న ఆకులను వరుస రంధ్రాలు ఏర్పడతాయనీ తెలిపారు.సూడిలోని ఆకులను పూర్తిగా కత్తిరించి వేస్తుందన్నారు. పురుగు విసర్జితమును పసుపు పచ్చని గుళికలను సుడులలో గమనించవచ్చునని సూచించారు. ఈ పురుగు గమనించిన వెంటనే క్రోరాంత్రా నీలిప్రోల్ఏ0.4 మి. లి. లేదా ఇమామెక్టిన్ బెంజాయిట్ఏ0.4 గ్రా లీటరు నీటికి కలిపి మొక్క సుడిలో పిచికారి చేయాలన్నారు.ఎదిగిన లార్వాలా నివారణకు విషపు ఎరా మొక్క సుడిలో వేసుకోవాలన్నారు. ఎకరానికి 10 కిలోల తౌడు, రెండు కిలోల బెల్లం తీసుకొని బెల్లంను 2-3 లీటర్ల నీటిలో కరిగించి తర్వాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ ని కలిపి విషపు ఎరను తయారు చేసుకోవాలన్నారు.లింగాకర్షక బుట్టలు 4-8 చొప్పున ఒక ఎకరానికి అమర్చుకోవాలనీ అన్నారు. వరి ప్రస్తుత నారుమడి నుంచి నాటు వేసే దశలో ఉన్నాయనీ, ఆకుమూడత పురుగు గమనించడం జరిగిందన్నారు. ఈ పురుగు ఆశించినప్పుడు ఆకులు నిలువుగా ముడుచుకొని తెల్లని గీతలు ఆకు ముడతలు ఎగిరే రెక్కల పురుగులు కనిపిస్తాయి ప్రస్తుత వాతావరణం పరిస్థితులు అధిక వర్షాల తర్వాత బెట్ట పరిస్థితులు వారం పాటు మబ్బులంతో కూడిన వాతావరణం ఉన్నప్పుడు ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పురుగును గమనించినట్లయితే క్లోరిపైరిపాస్ 1.6 మి. లి. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లేదా క్లోరంట్రానీలిప్రోల్ 0.3 మి. లి లేదా ఫ్లూబెండమైడ్ 0.25 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.



మొక్క జొన్న పంటను జులై చివరీ వరకు, పత్తి పంట జులై 15 వరకు ,
కంది విత్తానాలు నాటడం ఆగస్టు వరకు (దగ్గర దగ్గర దూరం లో ) నాటొచ్చు నని తెలిపారు. కంది రకాలు WRG...97..WRG-255, మినుము పెసర పంట ను నాటడం జులై వరకు (దగ్గర నాటొచ్చు న్నారు. మినుము అరుగుల రకాలు మ్బగ్-1070 పెసర అనుకూల రకాల MGG-295..351..385 రైతు సోదరులు డ్రిప్ పద్ధతి లో గాని .స్ప్రింకలం పద్ధతి లో గాని పంటలకు సేద్యం చేయాలన్నారు. పంట వరసల మధ్య లో గుంటక లేదా దంతే చేసిన తర్వాత ( కలుపు నివారణ) మొక్కలు చిన్నగా ఉండుట వలన ఎరువులు మోతాదు సుమారుగా 500 గ్రాములు .19.19.19 లేదా 13.0.45 ఎకరానికి వాడాలన్నారు.



# వికలాంగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**( మొదటి పేజి తరువాయి )** చేయూత పెన్షన్స్ కోసం రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తూ చేసుకున్నారని అన్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి సకలాంగుల కోసం ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం అడ్వర్టిసేమెంట్స్ ఎందుకు ఇస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి వికలాంగులను మోసం చేస్తున్నారని అన్నారు.వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసి, మూసివేసిన టీసీపీసీ కేంద్రాలను పున:ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి జిల్లా కేంద్రములో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని చేపి ఎందుకు అమలు చేయడం లేదన్నరూ.ఇప్పటికే తమిళనాడు, రాజస్థాన్ చాతీష్ఘడ్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టాలు చేసి అమలు చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.సంగారెడ్డి జిల్లాలోని పరిశ్రమాల్లో ప్రమాదాలు జరిగి అనేక మంది వికలాంగులుగా మారుతున్నారని అన్నారు.ప్రమాదల వలన అంగవైకల్యం ఏర్పడానికి కారణం అవుతున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు.మొదటి విడుతలో ఎంత మంది వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని



అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో 2016 ఆర్పిడి చట్టం ప్రకారం 25 శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్ పెంచకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.సంఘం జిల్లా అధ్యక్షులు యం బస్వరాజు, కార్యదర్శి కొనింటి నర్సిములు, జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి, రాంచంధర్, రాజ్ కుమార్, రాములు, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, కృపవరం, లక్ష్మణ్, శివకుమార్,సుమలత, సయ్యద్, నరేష్, రాజ శేఖర్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ ను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

## - దోషులను 24 గంటల్లో పట్టుకోవాలి

### : రాష్ట్ర ఎస్ టి ఎస్సీ సెల్ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య





కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఇటీవల హత్యకు గురైన మారెల్లి అనిల్ కుమార్ కాంగ్రెస్ యువ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన భక్తి వెంకటయ్య రాష్ట్ర ఎస్టీ ఎస్సి సెల్ కమిషన్ చైర్మన్ అనిల్ తల్లిదండ్రులు పరామర్శించి అనిల్ చంపిన వ్యక్తులను 24 గంటల్లో పట్టుకొని నిందితులను కఠినంగా శిక్షించాలి ఫోన్ ద్వారా అనిల్ హత్య గురించి ఎస్పీ కి వివరాలు అడిగి తెలుసుకొని నిందితులను పట్టుకొని ఎస్సీ ఎస్టీ కేస్ తోపాటు కఠినంగా శిక్షించాలని తెలిపారు.

# శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలి: సిపి.అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గజ్వేల్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రవికుమార్ మర్యాదపూర్వకంగా గురువారం రోజున పోలీస్ కమిషనర్ అనురాధ ను కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపి ఆయనను అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని అన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజుబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము, త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

## : ఏఎస్ఐ.జగదీశ్వర్



రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలి.ఏఎస్ఐ జగదీశ్వర్ అన్నారు.కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల గ్రామ శివారులో రాజీవ్ రాదారిపై వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టారు,ఎస్ఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వాహనదారులను ఉద్దేశించి ఏఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం సాయంత్రం వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు, ఇవ్వొద్దని,ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలి.మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని తెలిపారు. వారి వెంట సంతోష్ కుమార్,నరేందర్,రాజేష్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం : మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణంపై దృష్టి పెట్టగా, ప్రభుత్వ





పథకాలను పేదల దరికి చేర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తుండగా, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులను అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలతో పేదల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీల నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నేతలు గుంటుకు శ్రీనివాస్, జోగిని లక్ష్మణ్, మన్నే అరుణ్ కుమార్, పూజారి శ్రవణ్ కుమార్, సత్యనారాయణ, అంతోని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల23 న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్, ఏఐపీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె కుమార్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ ధ్వజమెత్తారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో,డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలనీ,పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ

,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 23న సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల,జూనియర్ కళాశాలల యాజమాన్యాలు,విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిరుద్, భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి భరత్ ,లెనిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


# కొడకండ్ల గ్రామంలో ఇరువర్గాల మధ్యలో ఉన్న సమస్యను కౌన్సిలింగ్ ద్వారా సామరస్యంగా పరిష్కరించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్



గజ్వేల్ మేజర్ న్యూస్ : కొడకండ్ల గ్రామంలో దుర్గామాత టెంపుల్ సమీపంలో ఉన్న కాళీ ప్రదేశంలో కుర్మ పెద్దలకు, మరియు ఎస్సీ సంఘం పెద్దలకు స్థలం విషయంలో ఇరు వర్గాలకు గత కొన్ని రోజుల నుండి స్థలం విషయంలో మనస్పర్థలు ఉండగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈరోజు గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, కలసి కొడకండ్ల గ్రామానికి వెళ్లి టెంపుల్ ఆవరణలో ఉన్న స్థలాన్ని పరిశీలించి సంఘం పెద్దలను పిలిపించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పరిష్కరించడం జరిగింది. సమస్యను సామరస్యంగా పరిష్కరించినందుకు ఇరు వర్గాల కుల సంఘ పెద్దలు గజ్వేల్ ఏసిపి నరసింహులు, సిఐ లతీఫ్ ఎస్ఐ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత తొగుట సిఐ లతీఫ్ ఎస్ఐ శ్రీనివాసును శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూలి ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసులను సంప్రదిస్తే ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలందరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యను పరిష్కరించడానికి ఇరు వర్గాల పెద్దలు కుల సంఘం నాయకులు సహకరించినందుకు వారిని అభినందించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని సమస్య పరిష్కరించడానికి ఓపిక సమయం చాలా ముఖ్యమని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



రేగోడు మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయం వద్ద పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్ పార్టీ శ్రేణులతో కలిసి 13 మంది లబ్ధిదారులకు రూ:4 లక్షల86వెయ్యిల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, నాయకులు కుమ్మరి నారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా,ఫాజిల్, పిఎసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,మాజీ ఎంపిటిసి నర్సింలు,చిద్రే కృష్ణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, బిషప్,మోఖిమ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాన్ని బూచి చూపి

**-బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్న బిజెపి**
**-దళితులకు సీఎం పేరుతో మోసం చేసిన కెసిఆర్**
**-బీసీల పేరు చెప్పుకొని ముందుకొస్తున్న ఎమ్మెల్సీ కవిత**
**-అవినీతిని కప్పిపుచ్చడానికే నాటకాలకు తెరలేపుతున్న కెసిఆర్ కుటుంబం**
**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం**



గజ్వేల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపుతూ బీసీ బిల్లును బిజెపి అడ్డుకో ప్రయత్నిస్తోందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే చర్యలు చేపట్టగా, ఆ క్రెడిట్ కాంగ్రెస్ కు దక్కకుండా బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా కెసిఆర్ దళితులను సీఎం చేస్తానని ప్రకటించి తానే గద్దెపై కూర్చోగా, ఇక ఎమ్మెల్సీ కవిత తానేమి తక్కువ తినలేదన్నట్టుగా బీసీ ఉద్యమం పేరిట బలహీనవర్గాలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. అయితే బీసీ రిజర్వేషన్ బిల్లును తన ఘనతే అని బిల్డప్ ఇస్తున్న ఆమె తన తండ్రి కెసిఆర్ హయాంలో ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. అలాగే కేంద్రం వద్ద బీసీ బిల్లు పెండింగ్లో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు అమలుకు సమస్యలు వస్తాయని బిజెపి నేతలు ముందే చెప్పడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చీకటి ఒప్పందాలతో ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసే కుట్రలను కాంగ్రెస్ బహిర్గతం చేస్తుందని అన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అధికారుల అక్రమార్జన రూ వేల కోట్లలో ఉండగా, నిద్రాఆహార%శీ% మాని ప్రాజెక్టును నిర్మించామని చెబుతున్న కెసిఆర్, హరీష్ రావుల అవినీతి, అక్రమార్జనపై ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని కోరారు. నీటి విడుదల పేరుతో ఇక్కడి చిల్లర నేతలు రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తుండగా, చిల్లర వేషాలు మానుకోకుంటే వారే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నాణ్యత లోపంతో కాళేశ్వరం బారాజులకు బీటలు, రాష్ట్ర ఖజానాను దివాలా తీయించడం, కెసిఆర్ కుటుంబ అవినీతి తదితర అర్థం చేసుకుంటున్న రైతులు బిఆర్ఎస్ పార్టీకి దూరంగా వింటున్నట్లు వివరించారు.

# గజ్వేల్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రవికుమార్



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికుమార్, తదనంతరం గురువారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్, మేడమ్ ని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము, త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.

# పల్లె ప్రకృతి వనం ధ్వంసం కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎలాంటి సంబంధం లేదు

## - మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



రేగోడు మేజర్ న్యూస్: మండలంలోని దోస పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం( పార్క్) జెసిబి తో రాత్రికి రాత్రి ధ్వంసం చేశారని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సంబంధం లేదని గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా పార్టీ శ్రేణుల తో కలిసి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పట్టాదారు వద్ద ఐదు ఎకరాల భూమి కొని నిరుపేదలకు ఇవ్వడం జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బలవంతంగా భూమి లాక్కొని పల్లె ప్రకృతి వనం నిర్మించారని, ఆ రైతులే భూమిని స్వాధీనం చేసుకొని ఉండవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు,పార్టీ శ్రేణులపై ఆరోపణలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులపై పరునష్ట ధావ వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# పీహెచ్ సీ, ఎమ్మార్వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ ః మండల కేంద్రమైన మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎమ్మార్వో కార్యాలయాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మునిపల్లి ప్రాథమి ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ను, జ్వరం సర్వేను పరిశీలించి ,మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం మునిపల్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని తనిఖీ చేసి భూభారతి ప్రోగ్రెస్ ,కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్



పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను



ఆదేశించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలలో మొక్కలు నాటి నీరు పోసి హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ హరినందన్ రావు, డాక్టర్ సంధ్యారాణి, ఎంపీఓ అండాలమ్మ, డిప్యూటీ ఎమ్మార్వో ప్రదీప్, మునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి ర్లాజ్ కుమార్ ,యాదయ్య, నాయకులు రమేష్ గౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

# 25న జరిగే చేర్యాల బంద్ ను విజయవంతం చేయండి.

## జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్

చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ఈనెల 25వ తేదీన జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపును విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు దాదాపు 9 సంవత్సరాల క్రితం చేర్యాల ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు యువజన సంఘాలు రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కలిసికట్టుగా ఏకమై జేఏసీగా ఏర్పడి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి తీసుకొచ్చినా కూడా ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష నీరుగారిపోయిందని, గత ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటి పిసిసి అధ్యక్ష హోదాలో జనగామ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదే విశ్వాసంతోటి ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఏర్పడిన జేఏసీ ప్రభుత్వ పెద్దలకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అనివార్యమైనటువంటి పరిస్థితుల్లోనే జేఏసీ ప్రజాక్షేత్రంలోకి రావాల్సిన పరిస్థితి వచ్చిందని, అందులో భాగంగానే ఈనెల 25వ తేదీన చేర్యాల, మద్దూర్,కొమురవెల్లి, ధూల్మిట్ట అన్ని మండలాల్లో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2025 డిసెంబర్ లోపే రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా సాగుతున్నటువంటి ఈ బంద్ కార్యక్రమంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించచాలని విజ్ఞప్తి చేశారు. ఈ బందుకు విద్యాసంస్థలు మినహాయిస్తున్నట్లు తెలిపారు. ఈ బందులో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, జర్నలిస్టు పెండ్యాల రాజు, పోలోజు వెంకటాద్రి , పిల్లి చంద్రం, బండ సాయిలు, ఈరి భూమయ్య, రామగల్ల నరేష్, జంగిలి యదగిరి, సిద్ధిరాం భద్రయ్య, మ్యక లింగం, పుల్ల కుమార్, పుల్ల ఆంజనేయులు, కర్రే నర్సిరెడ్డి, బింగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో రైతులకు సత్ఫలితాలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని గజ్వేల్ ఏడిఏ బాలు నాయక్ అన్నారు.కుకునూరుపల్లి మండల పరిధిలోని మెధినిపూర్ గ్రామ రైతువేదికలో నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏడిఏ బాలు నాయక్,మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని ఆన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు.నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి,ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు.సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఒక్క నానో యూరియా 500 ml (అర్ధ లీటరు) డబ్బా ఒక యూరియా బస్తాతో సమానం.దీనికి రవాణా ఖర్చులు తగ్గుతాయి.ఈ కార్యక్రమంలో ఇఫ్కో సంస్థ జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు,ఏఈఓలు ,రమ్యశ్రీ, శ్రీహరి,రైతులు పాల్గొన్నారు.

# లోపలి కోట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో గురువారం నాడు లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలకు పూజలు నిర్వహించిన అనంతరం బోనాలను ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ మందిరంలో అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాల సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, గడిల గణేశం, పోల మనోహర్, గోనె శంకర్, నాగారం గోపాల్, మునిపల్లి రమేష్, మునిపల్లి మధు, మద్దెల రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవానికి హరీష్ రావుకు ఆహ్వానం

సంగారెడ్డి మేజర్ న్యూ స్ : నేడు 18న జరగనున్న శ్రీ దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవంకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను ఆహ్వానించారు. సదాశివపేట పట్టణంలో జరిగే రంగం జాతర మహోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరుకావాలని కోరుతూ దుర్గా భవాని ఆలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రివర్యుల నివాసానికి వెళ్లి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని చింత సాయినాథ్ నేతృత్వంలో ఆలయ కమిటీ నిర్వహిస్తోంది. జాతర సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు కమిటీ పేర్కొంది.

# మాట నిలబెట్టుకున్న అందోల్ ముద్దుబిడ్డ మంత్రి దామోదర రాజనరసింహా

## - సింగూరు జలాలతో టేక్మాల్ మండల ప్రజలకు 8వేల ఎకరాలకు సాగునీరు -టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మరమేష్



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్: టేక్మాల్ మండలానికి సింగూర్ సాగు నీరు అందించాలనే తపనతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులను మంజూరు చేయించి మాట నిలబెట్టుకున్నారని టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన టేక్మాల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, వట్ పల్లి మండలాల రైతులకు సింగూరు జలాలను అందించనున్నారని ఆయన స్పష్టం చేశారు. పెద్దరెడ్డిపేట బ్లాక్ లెవల్ సర్వే నిర్వహించడం ద్వారా వట్టిపల్లి , రేగోడ్ అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల్లోని 40,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి వివరణాత్మక సర్వే నిర్వహించడం కోసం ప్రభుత్వం రూ.110.50 లక్షల ప్రస్తుత ఏజెన్సీకి (రూ. 1210.11 లక్షల ఒప్పందంతో అప్పగిచ్చిందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్నాయకులు మెదక్ జిల్లా ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి, అందోల్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు మాజీ మజార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, బిక్షపతి, నారాయణ, భూమి రెడ్డి, శ్రీధర చారి, సేవాలాల్, మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మాజీ యూసుఫ్, సాగర్ ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్ లతోపాటు తదితరులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రతి ఎకరానికి సింగూరు జలాలు : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర**
**ఖరీఫ్ సీజన్ కు 2 టీఎంసీలు విడుదల**

అందోల్ మేజర్ న్యూస్: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరు ప్రాజెక్టు వద్ద ఎడమ కాలువ ద్వారా సాగుకు అధికారులతో కలిసి నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగూరు నీటితో ఆయకట్టులోని ప్రతి ఎకరాను తడుపుతామని, సాగులోకి తీసుకొస్తామని,
ఖరీఫ్ సీజన్కు రెండు టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.
సింగూరు కాలువలకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.168 కోట్లను మంజూరు చేసిందని, ఈ పనులను చేపట్టాలన్న కారణంతో గత ఏడాది క్రాఫ్ హాలిడేను ప్రకటించామన్నారు. కాలువల పనులు కొంతమేరకు జరిగినప్పటికీ రైతుల పంటల సాగు అవసరం దృశ్య నీటిని వదిలేందుకు క్రాఫ్ హాలిడేను ఎత్తివేయడం జరిగిందన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో కాలువలు, ఎత్తిపోతల ద్వారా రెండు టీఎంసీల నీటిని వదులుతామన్నారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా 100 క్యూ సెక్కుల నీటిని వదులుతున్నట్లు ఆయన తెలిపారు. ఎడమ కాలువ ద్వారా అందోల్, పుల్కల్, చౌటకుర్ మండలాల్లోని 90 చెరువులు నిండుతాయని, ఆయా చెరువుల కింద ఆయకట్టు ద్వారా 25 నుంచి 30 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. రైతుల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ఆమలు చేస్తుందన్నారు. అనంతరం సింగూరు ప్రాజెక్టును పరిశీలించారు. ఆయనతో వెంట ఇరిగేషన్ శాఖ ఈఈ భీమ్, ఆర్ డివో పాండు, రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, ప్రాజెక్టు డీఈ నాగరాజ్, ఇరిగేషన్ డిఈ విక్రమ్, మండల అధ్యక్షులు దుర్గా రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, ప్రవీణ్ కుమార్, దుర్గేష్, సత్యం, డేవిడ్, మండల పార్టీ అధ్యక్షుడు దుర్గరెడ్డి, సీనియర్ నాయకులు సంగమేశ్వర్ గౌడ్, గోవర్ధన్, రామచందర్ రెడ్డి, ఏఈఈలు మజర్, మహిపాల్ రెడ్డి, స్టాలిన్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు తో పాటు తదితరులు ఉన్నారు.



# నర్సాపూర్లో ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**- వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన**
**- లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి ఆహార భద్రత కార్డులు**

కొల్చారం మేజర్ న్యూస్ : గురువారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆహార భద్రత, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పాల్గొనారు.



ఈ సందర్భంగా మంత్రి వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు

1. జడ్పీ రోడ్ నుండి నాక్సాన్ పల్లి వరకు రూ.1.60 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.
2. రూ.1.85 కోట్ల వ్యయంతో పిడబ్ల్యుడి నుండి హకీంపేట్ గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ "పేద ప్రజల బాగోగులే మా ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి, ఇచ్చిన హామీలన్నీ



తప్పకుండా నెరవేర్చుతుంది. ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.
"ప్రతి లబ్ధిదారుడు 600 స్క్వేర్ ఫీట్స్ లోపు ఇంటిని నిర్మించుకోవాలి. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కట్టిస్తాం" అని హామీ ఇచ్చారు.
మహిళల శక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తూ, మంత్రి గారు ఇంద్ర మహిళ శక్తి పథకం గురించి మాట్లాడుతూ
"ఇంద్ర మహిళ శక్తి ద్వారా మహిళలు ఆర్థికంగా ముందుకు వస్తున్నారు. స్వయం శక్తితో స్వయం ఉపాధిలో రాణిస్తూ చిన్నతన బిజినెస్‌లు నిర్వహిస్తూ తమ కుటుంబాలను ఆదుకుంటున్నారు" అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీలు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, కొల్చారం మండలం అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ కుల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి

**- కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరం - మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ**
**- మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించారు : గనులు & భూగర్భ శాస్త్ర ,మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి**

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా చేసే లక్ష్యంతో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లను సోలార్ విద్యుత్ కేంద్రాలు ఆర్టీసీ బస్సులు వంటి పథకాలను మహిళలకు అందిస్తూ వారందరి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుస్తూ కోటీశ్వరులను చేయాలన్న దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వెల్దుర్తి రోడ్ లోని సాయి కృష్ణ గార్డెన్ లో . ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి , అదనపు కలెక్టర్ రాహుల్ రాజ్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శ్రీనివాసరావు తాసిల్దారులు, మహిళా సంఘ సభ్యులతో , కలసి మంత్రివర్యులు పాల్గొన్నారు. ముందుగా 183.75 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి హకీంపేట వరకు బిటి రోడ్డు,రూ. 169.50 లక్షలు అంచనా వేయడంతో .%గ్రా% రోడ్డు నుండి నాగసాన్‌పల్లి గ్రామం (మసాయిపేట మండలం) వరకు %దీ% రోడ్డు.అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మహిళా సంఘాలకు 51.77 లక్షలు ప్రమాద బీమా 22 లక్షల రుణ బీమా బ్యాంకు లీకేజీ 47 కోట్లు 06 లక్షలు వడ్డీ లేని రుణాలు ఐదు కోట్ల 36 లక్షలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మూడు కోట్ల ఒక లక్ష 36 వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని మహిళల శక్తిని గుర్తించి వ్యాపారవేతలుగా చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా పాలన ప్రభుత్వంలో కొత్తగా 13 వేల 8 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు మహిళల





పేరు మీదనే మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు అదేవిధంగా నర్సాపూర్ పట్టణంలో మహిళా సంఘాల కు పెట్రోల్ బంకు నిర్వహణకు స్థలాన్ని గుర్తించి కేటాయించాలని కలెక్టర్ ను ఆదేశించారు
ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తాసిల్దార్లు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపి.అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ జిల్లాలోని కోహెడ మండలంలోని పర్యటన భాగంగా ముందుగా సిద్ధిపేట కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకోగానే పోలీస్ కమిషనర్ అనురాధ గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. తదనంతరం గవర్నర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

# గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్..... హైమావతి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కోహెడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంక్ ల పంపిణీ కార్యక్రమానికి గురువారం రోజున రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథి గా వెళుతూ కలెక్టర్ కార్యాలయంలో స్వల్పకాల విడిది కోసం ఆగిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ హైమావతి ,జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

# మైనర్ బాలికపై లైంగిక వేధింపుల పాల్పడిన వ్యక్తికి

**5-సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ: 5000/- జరిమానా. జిల్లా ఎస్పీ**

సంగారెడ్డి మేజర్ న్యూస్...నిందితుని శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. నేరం సంఖ్య: 60/2025 - సెక్షన్ 354 ఐపీసీ , సెక్షన్ 8 & 12 పోక్సో యాక్ట్, జిన్నారం పోలీస్ స్టేషన్. వివరాలలోనికి వెళ్లితే:జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో ఫిర్యాది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తన మైనర్ బాలిక (8- సంవత్సరాలు) ను వారి ప్రక్కన ఇంట్లో నివాసం ఉంటున్న నిందితుడు కేల్ల సూర్యరావ్ (65) చాక్లెట్ ఆశచూపి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని జిన్నారం పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ లాలూ నాయక్ ఎస్ఐ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి జయంతి నిందితుడు కేల్ల సూర్యరావ్ కు 5-సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ: 5000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.నిందితుని వివరాలు:కేల్ల సూర్యరావ్ తండ్రి స్వ. వెంకట్ రావ్, వయస్సు: 65 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ప్రకృతి నివాస్, అన్నారం గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి లాలూ నాయక్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత ఎస్ఐ భరత్ భూషణ్, కోర్ట్ లైజనింగ్ అధికారి హెడ్.కానిస్టేబుల్ శంకర్, కె.సత్యనారాయణ ఎస్ఐ. లను ఎస్పీ అభినందించారు.